అంతర్జాల నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- అవగాహనతోనే నియంత్రణ సాధ్యం...
- జాయింట్ కలెక్టర్ నవీన్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : అంతర్జాల నేరాలపై అప్రమత్తంగా వుండాలని అవగాహన తోనే నేరాల నియంత్రణ సాధ్యమని జిల్లా జాయింట్ కలెక్టర్ మల్లారపు నవీన్ పేర్కొన్నారు. ఈనెల 5న జరగనున్న అంతర్జాతీయ వినియోగ దారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని అడ్వకేట్ అసోసియేషన్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్నెస్ (ఆశ్రా)సంస్థ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో నిర్వహించనున్న సైబర్ నేరాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సదస్సు గోడ పత్రికను కార్యాలయంలో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ ఇంటర్ నెట్ అధికం గా వినియోగంలోకి వచ్చాక దాని ద్వారా ఎందరో సైబర్ మోసగాళ్ల మోసాలకు పాల్పడు తున్నారని ప్రపంచ వ్యాప్తంగా వినియోగదారులు వేల కోట్ల రూపాయలు నష్టపోతున్నారని అన్నారు. మొబైల్ ఫోన్లోకి ప్రవేశించి రహస్య సమాచారాన్ని సేకరించి మన బ్యాంకు అకౌంట్లోని డబ్బుని కాజేస్తున్నారని భాధితుల్లో విద్యాధికులు అధికం గా ఉండడం గమనార్హం అన్నారు. ఈ మధ్యకాలంలో స్కూల్ పిల్లలు కూడా మొబైల్ ఫోన్లు ఎక్కువగా వినియోగిస్తున్నారని కంప్యూటర్ గేమ్స్ ఆడుతూ మోసగాళ్ళ వలలో చిక్కుకునే ప్రమాదం ఉందని వాటి బారిన పడకుండా ఉండాలంటే వాటి పట్ల అవగాహన అవసరమన్నారు. సైబర్ నేరాల పట్ల అవగాహన సదస్సు నిర్వహిస్తున్న ఆశ్రా ప్రతినిధులు జిల్లా అధ్యక్షులు డాక్టర్ గంజి ఏజ్రా, జిల్లా బార్ అసోసియేషన్ న్యాయవాదులు, ఆశ్రా కార్యనిర్వాహక సభ్యులు లఖినాన. రవికుమార్, కట్టా పార్థ సారథిలను ఈ సందర్భంగా జెసి అభినందించారు.

ఎన్నికల నిర్వహణలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర కీలకం

- జిల్లా రెవిన్యూ అధికారి ఎం.గణపతిరావు

విశాలాంధ్ర-శ్రీకాకుళం : ఎన్నికల నిర్వహణలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర కీలకం అని ఎన్నికల కమిషన్ సూచనలు తుచా తప్పక పాటించాలని జిల్లా రెవిన్యూ అధికారి ఎం గణపతి రావు అన్నారు. సూక్ష్మ పరిశీలకులకు ఓటు వేయడానికి సంబంధిచిన వారికి పోస్టల్ బ్యాలెట్ అందజేయడానికి ఎపిక్ కార్డు ఎల్డిఎం కి అందజేయండి తదుపరి చర్యలు చేవట్టడం జరుగుతుందన్నారు. ఓటర్ హెల్ప్ లైన్ అనే యాప్ ఎన్నికల కమిషన్ అందుబాటులో ఉంచిందని అందరూ వివారాలు అప్లోడ్ చేసి ఏపీక్ కార్డు పొందగలరన్నారు. సాధారణ ఎన్నికలు 2024 సంబందించి బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సూక్ష్మ పరిశీలకులకు జిల్లా రెవిన్యూ అధికారి ఎం గణపతి రావు అధ్యక్షతన శిక్షణా తరగతులు నిర్వహించారు. 85 ఏళ్ల పైబడిన ఓటర్లు మరియు 40శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగ ఓటర్లు ఈ ఎన్నికలలో వోటు హక్కు ఇంటి నుండి చేసుకోవచ్చని తెలియజేశారు. ఈ శిక్షణా తరగతులలో పోలింగ్ రోజున సూక్ష్మ పరిశీలకుల విధి విధానలు వివరించారు. పోలింగ్ కేంద్రంలో ఫర్నిచర్, మంచినీరు, మరుగుదొడ్లు, వికలాంగులకు వీలుగా రాంపులు ఏర్పాట్లు, విద్యుత్ సరఫరా తదితర మౌలిక సదుపాయాలు పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టాలన్నారు. మాక్ పోల్ పొలిటికల్ ఏజెంట్ సంక్షేమంలో నిర్వహించాలి. మాక్ పోల్ కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్ మాక్ పోల్ చేసే విధానంపై పూర్తి అవగాహన కల్పించారు. అలాగే పోస్టల్ బ్యాలెట్పై పలు అంశాలు వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో శిక్షకులు మెప్మా పథక సంచాలకులు కిరణ్, డ్వామా పి.డి చిట్టి, డిసిఓ ఎస్.బాల రాజు, శేషగిరి, ఎల్.డి.ఎమ్ సూర్య కిరణ్ వివిధ బ్యాంకుల అధికారులు సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

ప్రతి ఓటు కీలకమే...

జలుమూరు, సారవకోట బూత్ కమిటీ సభ్యులతో ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర -జలుమూరు/సారవకోట : రానున్న ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకమేనని... ప్రతిరోజు ఓటర్లను కలుస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో వారికి జరిగిన మేలును తెలియజేయాలని, మళ్లీ జగనన్న పార్టీ గుర్తు అయిన ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసేలా ప్రతి బూత్ కమిటీ సభ్యుడు కృషిచేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి జిల్లా పార్టీ అధ్యక్షులు నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ పేర్కొన్నారు. సారవకోట మండలం బుడితి గ్రామం సి.ఆర్. కళ్యాణ మండపంలో బుధవారం ఉదయం మేము సిద్ధం - మా బూత్ సిద్ధం, కార్యక్రమంలో భాగంగా జలుమూరు సారవకోట మండలాల బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా పార్టీ అధ్యక్షులు నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్, యువ నాయకులు రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్ డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసమావేశంలో మాట్లాడుతూ తటస్తులపై ప్రత్యేక దృష్టి సారించి వారిని మన వైపు తిప్పుకునేలా ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, జలుమూరు ఎంపీపీ వాన గోవి, మండల పార్టీ అధ్యక్షులు కనసి సీతారాం, సార్వకోట మండల పార్టీ అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు గెల్లంకి వెంకట్రావు, మొజ్జాడ శ్యామలరావు, పాగోటి రాజప్పలనాయుడు, వైఎస్ ఎంపీపీ గుణుపురం రామారావు, వైఎస్ ఎంపీపీ తంగి మురళీ మోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ పెరుమాళ్ల తవిటినాయుడు, వైఎస్ చైర్మన్ బొంగు కొండయ్య, తోపాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జలుమూరు సారవకోట, మండలాల ముఖ్య నాయకులు బూత్ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

పదిలో శత శాతం ఉత్తీర్ణత సాధించాలి

ప్రధానోపాధ్యాయులు రామక్రిష్ణ, చైతన్య

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఉన్నత చదువులు తొలి సోపానమైన పదవ తరగతి పరీక్షలలో అత్యుత్తమ మార్కులు సాధించడం ద్వారా జీవితంలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలని బోరుభద్ర, దండుగోపాలపురము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల, ప్రధానోపాధ్యాయులు పాగోటి.రామకృష్ణ, కోత చైతన్య అన్నారు. ఆయా పాఠశాల ఆవరణలో పదవ తరగతి విద్యార్థులు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఉపాధ్యాయులు సమక్షంలో విద్యార్థులు విజయ సంకల్పదీక్ష బూని తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చేందు కంకణ బద్ధులం అవుతామని ప్రమాణం చేశారు. తర్వాత పరీక్షలకు అవసరమైన సామగ్రిని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు పాఠశాల స్థాయి నుండియే నైతిక విలువలు అలవర్చుకోవాలని సూచించారు. సాంఘిక శాస్త్ర ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాదాన రాజు, తూట భాస్కరరావు లు మాట్లాడుతు ద్యార్థులు ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని కసి, కృషి అనే ఆయుధాలతో పోరాడితే విజయం తప్పక వరిస్తుందని అన్నారు. పాఠశాలల స్థాపన నుండి నేటి వరకు సాధించిన విజయాలను, ప్రగతి నివేదిక రూపంలో కళ్ళకు కట్టినట్లు వారు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన సందేశాత్మక నాటికలు, నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అయా కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరభద్రరావు, ఆదికేశవరెడ్డి, తిరుపతిరావు, లక్ష్మీకాంతం, నాగేశ్వర రావు, లక్ష్మి, పార్వతి, రము, ఉమ, చిన్నారావు, రవికుమార్, విజయలక్ష్మి, మార్కండే యులు, రోజా, కృష్ణవేణి, టి.లోకేశ్వరరావు, డి.ఉమాశంకర్, ఎ.వెంకటరెడ్డి, కె.త్రినాధరావు, డి.ఉమాదేవి, కె.రమణమ్మ, టి.విజయలక్ష్మి, బి.నాగమణి, కె.తవిటిరెడ్డి, జి.జగదాంబ, బి.రజిని, బి.శ్రీనివాస రావు, పి.తిరుపతిరావు, ఎ.శంకర రావు,బి.కమల కుమారి, గోపాలరెడ్డి, సుశీల దేవి, కృష్ణ, సాయి శివాని, త్రివేణి పాల్గొన్నారు.

ఎన్నికల సన్నద్ధతపై అభ్యంతరాలుంటే తెలియజేయాలి

- రాజకీయ పక్షాల సమావేశంలో జిల్లా కలెక్టర్ మనజిర్ జిలాని సామూన్

విశలాంధ్ర -శ్రీకాకుళం: జిల్లాలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే సమస్యను నేరుగా జిల్లా ఎన్నికల యంత్రాంగానికి తెలియజేయాలని కలెక్టర్ మనజిర్ జిలాని సామూన్ సూచించారు. అనుబంధ ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, రానున్న 2024 ఎన్నికల సన్నద్ధతపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ తో కలసి ఆయన 37వ వారపు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గడిచిన వారం రోజుల్లో మార్పులు, చేర్పులు కోరుతూ 2295 మంది దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. రానున్న ఎన్నికల నిర్వహణలో ఎలాంటి సమస్యలు తలెత్తకూడదనే ప్రధాన ఉద్దేశ్యంతో ప్రతివారం రాజకీయ పక్షాల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తున్నామని, రానున్న ఎన్నికల నిర్వహణకు సర్వ సన్నద్ధంగా ఉన్నామని చెప్పారు. గడిచిన సుమారు రెండు నెలల కాలంలో 2,82,688 ఓటర్ గుర్తింపు (ఎపిక్) కార్డులను ముద్రణకు పంపించామని, వీటిలో 1,83,907 కార్డులను పోస్టల్ శాఖ ద్వారా పంపిణీ పూర్తి చేసామన్నారు. మిగిలిన వాటిని వీలైనంత త్వరగా పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. కౌంటింగ్ కేంద్రంగా ఎచ్చర్ల శివాని ఇంజనీరింగ్ కళాశాలను ఎంపిక చేసామన్నారు. పోలింగ్ కోసం సిబ్బందికి ఇప్పటికే పలు దశల్లో శిక్షణలు కూడా పూర్తి చేశామన్నారు. ఎన్నికల సమయంలో నగదు, మద్యం, తదితర పంపిణీ చేసి ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే వారిపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇందుకు గాను ప్రత్యేకంగా 18004256625 కాల్ సెంటర్ ను ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, అసిస్టెంట్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ అహ్మద్, జిల్లా రెవిన్యూ అధికారి ఎం. గణపతి రావు, ఆర్డిఓలు సిహెచ్ రంగయ్య, భరత్ నాయక్, రౌతు శంకరరావు (వైయస్సార్సీపి), పి.ఎం.జే.బాబు (టిడిపి), సురేష్ బాబు సింగ్ (బీజేపీ), డి.మల్లిబాబు (కాంగ్రెస్), లాస సోమేశ్వరరావు (బిఎస్పి), తిరుపతిరావు (సీపిఐ) తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న 'ఓ కాశీవాసి రావయ్య' నాటిక

విశాలాంధ్ర -కవిటి : మండలంలోని బెజ్జిపుట్టుగ గ్రామంలో వెలసివున్న శ్రీ చక్ర పెరుమాళ్ళ స్వామివారి డోలోత్సవాలు మంగళవారం నుండి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మొదటిరోజు కార్యక్రమంలో భాగంగా పొందల వెంకట శ్రీరాం బాబు సుప్రియ దంపతుల ఆర్థిక సహకారంతో స్వామివారి పూజా కార్యక్రమాలు తోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మేరకు మంగళవారం రాత్రి విశాఖపట్నం కు చెందిన శ్రీ కళాభినయ ఆర్ట్స్ వారిచే ప్రదర్శించిన ఓ కాశీవాసి రావయ్య నాటిక ఆద్యంతం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. హిందూ ధర్మం, సాంస్కృతి సాంప్రదాయాలకు తుంగలో తొక్కి మానవీయ సంబంధాలను ఆర్థిక సంబంధాలుగా మార్చి పెద్దలను వృద్ధులను భారంగా భావించి వృద్ధాశ్రమంలో చేర్చి అనాధలుగా, నిస్సహాయంగా రోడ్లపై వదిలేసిన సన్నివేశాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టు కున్నాయి. అలాగే తల్లిదండ్రులపై అభాండాలు మోపుతూ వాళ్లంతట వాళ్ళే ఇల్లు వదిలి వెళ్లిపోయే పరిస్థితి కల్పించటం ఆత్మ హత్య చేసుకునే పరిస్థితి తీసుకువచ్చి తలకొరివి పెట్టి పున్నమి నరకం నుంచి తప్పించాల్సిన పుత్రుడు కూడా చివరకు తన తల్లితండ్రుల చితాభస్మము గంగలో కలపడానికి కూడా విముకత చూపించిన సన్నివేశాలు ఆకట్టుకున్నాయి. తాను చేసింది ఎంత పెద్ద తప్పో తెలుసుకునే సరికి అంతా శూన్యం మాత్రమే మిగులుతుందనీ తన తండ్రి అంతిమ క్రియలు ఎవరో ఒక అనామకుడు చేసాడు అన్న వార్త విన్న కొడుకు మనోవేదన ఎలా ఉంటుందో దృశ్య రూపంలో కథా రచయిత పిటి మాధవ్ రచన ఎంతగానో ఆకట్టుకుంది.కవి ప్రసాద్ దర్శకత్వంలో ప్రదర్శించిన ఓ కాశీ వాసి రావయ్య నాటిక నటీనటులు హావ భావాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముందుగా మచిలీపట్నం వాస్తవ్యులు మడమల రాంబాబు భాగవతార్ హరికథాగానం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది.

ధర్మవరంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

విశాలాంధ్ర -ఎచ్చర్ల : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ఆధ్వర్యంలో ధర్మవరంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా బుధవారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో 100 మందికి ఆప్తాలమిక్ ఆఫీసర్ కె అరుణ్ కుమారి క్యాంప్ ఇన్చార్జి కే సోమేశ్వరరావు పరీక్షలు జరిపారు అలాగే ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించి పర్యావరణాన్ని కాపాడుకుంటామంటూ ర్యాలీ నిర్వహించారు వాలంటీర్లు పాల్గొన్నారు.

ఐతమ్ విద్యార్థులకు శిక్షణ

విశాలాంధ్ర-టెక్కలి: టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాల రెండో ఏడాది ఈసిఈ విద్యార్థులకు ఇంటర్ నెట్ ఆఫ్ తింగ్స్ (ఐఒటీ) అనే అంశంపై ఈనెల 11 నుండి 16 వరకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్టు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఎపిఎస్-ఎస్ డిసి సిఎంస్ ఎక్స్ లెన్స్ సెంటర్లో జరిగే ఈ శిక్షణా తరగుతుల్లో 210 మంది విద్యార్థులు పాల్గొని వైర్లెస్ కమ్యూనికేషన్ టెక్నాలజీస్, ఐఒటీ యూజింగ్ ఈఎస్పి 32 అండ్ మైక్రో పైథాన్, ఐఒటీ యూజింగ్ బ్లింక్ మొబైల్ ప్లాట్ఫార్మ్ క్లౌడ్ డేటా మోనటరింగ్ యూజింగ్ ఆర్డినో వంటి అంశాలపై కె.బాపూజీ, పి. పూర్ణసాయి, సిహెచ్ చైతన్య కుమార్, పవన్ విఘ్నేష్, కె.ప్రేమ్ కుమార్ లు ప్రత్యేక శిక్షకులుగా హాజరై శిక్షణిస్తున్నట్టు డైరెక్టర్ తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, హెచ్ఓడి డాక్టర్ బి. రామారావు, ఎపిఎస్ఎస్ డిసి స్పోక్ డాక్టర్ వి.అశోక్ కుమార్, ఈసిఈ కో-ఆర్డినేటర్ ఈ.జయ. సిఎంస్ సెక్షన్ కో-ఆర్డినేటర్ కె.బి. అనూషలు ఈ తరగతులను పర్యవేక్షిస్తున్నట్టు డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు తెలిపారు.

ప్రతిభా పరీక్షలో సత్తా చాటిన రవీంద్రభారతి విద్యార్థులు

విశాలాంధ్ర -సోంపేట : సుచిరిండియా సంస్థ ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల్లో నిర్వహించిన సర్ సీవీ రామన్ యంగ్ జీనియస్ అవార్డుల ప్రతిభా పరీక్షలో సోంపేట రవీంద్రభారతి పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ఈమేరకు 4వ తరగతి విద్యార్థి పొందూరు వాసుస్వరూప్ రాష్ట్రస్థాయిలో 3వ స్థానం, 3వ తరగతి విద్యార్థి సంపత్సాహు జిల్లా ప్రథమ స్థానం, 8వ తరగతి విద్యార్థి కౌశిక్ మహాపాత్రో జిల్లా ప్రథమ స్థానం, పదవ తరగతి విద్యార్థి ఎస్.పి.నియతి జిల్లా ప్రథమ స్థానం, 5వ తరగతి విద్యార్థి తంగుడు అశిక్ జిల్లా ద్వితీయ స్థానంను సాధించుకున్నారు. వారిని పాఠశాల డీన్ వి.నాగరాజు, పాఠశాల ప్రిన్సిపాల్ కె.సింహాచలంలు ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు.

తాగునీటి సమస్య పరిష్కారం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మేజర్ పంచాయతీలో నగిరి పెంట గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించినట్లు సర్పంచ్ కళింగపట్నం లక్ష్మీ అప్పారావు తెలిపారు. గత కొంతకాలం నుంచి తాగునీటి బోరు రిపేరుకు గురు కావడంతో గ్రామస్తులు వచ్చి, త్రాగునీటి సమస్య కోసం తెలియజేస్తూ, గత కొంతకాలం నుంచి మంచినీటి బోరు పనిచేయడం లేదని సర్పంచ్కు తెలిపారని, ఈ మేరకు సంబంధిత మెకానిక్లను పిలిపించి మరమ్మతులు చేయించి తాగునీటి సమస్య పరిష్కరించినట్లు సర్పంచ్ తెలిపారు.

ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలి

విశాలాంధ్ర-రణస్థలం: మండలం లంకపేట కస్తూరిభా పాఠశాలలో పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న పదవ తరగతి విద్యార్థులుకు ఆల్ ది బెస్ట్ చెబుతూ ప్లాంక్స్, పెన్, స్కేల్ ను పైడిభీమవరం సర్పంచ్ ప్రతినిధి రౌతు శ్రీనివాస రావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరీక్ష సమయంలో భయాన్ని ఒత్తిడిని ఆదిగమించి సంవత్సర కాలం చదివిన సబ్జెక్టు ను ప్రశాంతంగా వ్రాయాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్. ఓ. హైమావతి మై డ్రీం అకాడమీ డైరెక్టర్ కళా వెంకట రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తాగునీటికి అధిక ప్రాధాన్యం

ఎమ్మెల్సీ నర్తు రామారావు

విశాలాంధ్ర -కవిటి : మారుమూల గ్రామాల్లో త్రాగునీటి సౌకర్యానికి వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు స్థానిక సంస్థల శాసనమండలి సభ్యులు నర్తు రామారావు అన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలోని బింగిపుట్టుగ గ్రామంలో 1.5 లక్షల రూపాయలతో మండల పరిషత్ నిధులతో నూతనంగా మోటారు బోరు వేయుటకు ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్ తో కలిసి ఎమ్మెల్సీ నర్తు రామారావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోని మౌలిక వసతుల కల్పనకు వైయస్సార్సీపి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపీపీ కడియాల పద్మకు గ్రామస్తులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యువతి ఆత్మహత్య



విశాలాంధ -కవిటి : మండలంలోని ఇద్దివానిపాలెం గ్రామంలో యువతి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చోటు చేసుకున్నట్లు ఎస్సై కె. రాము తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇద్దివానిపాలెం గ్రామానికి చెందిన కర్రి ఊర్వశి (19) అనే మహిళ అదే గ్రామానికి చెందిన బైపల్లి శ్యాంకుమార్ గత కొంతకాలంగా ప్రేమించుకునీ బైపల్లి శ్యాంకుమార్ ఇంటిలోనే సహజీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం ఉదయం ఎవరూ లేని సమయంలో అత్తవారింట్లోనే ఊర్వశి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతురాలు తల్లి కర్రి పుష్పలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కె.రాము తెలిపారు.

31మందికి నమస్తే ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు, పి.పి.ఈ కిట్లు పంపిణీ

- కేంద్ర సామజిక న్యాయం, సాధికారత శాఖ ద్వారా విడుదల
- కలెక్టర్ డా.మనజీర్ జిలానీ సమూన్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : జిల్లాలో పి.ఎం. సూరజ్ పథకం క్రింద ఎస్.సి., ఒబిసి, సఫారీ కర్మచారీ కార్మికులకు సంబంధించి 158 మంది లబ్దిదారులకు 1.01 కోట్ల రూపాయలను, 31 మందికి నమస్తే ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు, పిపిఈ కిట్లును కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ చేతుల మీదుగా అందజేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పి ఎం సూరజ్ క్రింద లక్ష రుణాల పంపిణీ కార్యక్రమం ప్రారంభం చేశారు. ఈ ప్రత్యక్ష ప్రసారాన్ని దేశంలో 522 జిల్లాల నుండి వీక్షించగా శ్రీకాకుళం నుండి కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ తో పాటు ఎస్.సి. కార్పొరేషన్ గడ్డెమ్మ, సోషల్ వెల్ఫేర్ డి.డి విశ్వమోహన్ రెడ్డి, ఎల్.డి.ఎం సూర్య కిరణ్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ వెంకట రావు, శ్రీశైన కార్పొరేషన్ డైరెక్టర్ డి.బి.దేవ్, లబ్దిదారులు వీక్షించారు. అనంతరం లబ్దిదారులకు కేంద్ర సామజిక న్యాయం మరియు సాధికారత శాఖ ద్వారా ఆయుష్మాన్ హెల్త్ కార్డులను, పారిశుధ్య సెప్టిక్ ట్యాంక్ కార్మికులకు పిపిఈ కిట్లను అందజేశారు.

ప్రతి ప్రాంతం అభివృద్ధి చేస్తాం : మున్సిపల్ చైర్మన్ బల్ల

విశాలాంధ్ర -కాశీబుగ్గ : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ప్రతి మారుమూల ప్రాంతం కూడా అభివృద్ధి చేస్తామని పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. బుధవారం 18వ వార్డు రోటరీనగర్లో 6 లక్షల రూపాయలతో కాలువ నిర్మాణానికి, 7వ వార్డు చినబాడాం మోడల్వీధిలో రహదారి నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో వార్డు ప్రజలు, కౌన్సిలర్లు ఉన్నారు.

గ్రామీణ మంచినీటి సరఫరా కార్మికుల జీతాలు చెల్లించాలి

సంఘు గౌరవ అధ్యక్షులు చాపర వెంకటరమణ

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : జిల్లాలో గ్రామీణ నీటి సరఫరా కార్మికులు జీతాలు సకాలంలో కాంట్రాక్టర్లు చెల్లించక పోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వారి జీతాలు చెల్లించాలని గ్రామీణ మంచి నీటి సరఫరా కార్మికుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు చాపర వెంకట రమణ కోరారు. ఈమేరకు జిల్లా కలెక్టర్ ను బుధవారం కలిసి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందించి ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈతో ఫోన్లో మాట్లాడి ప్రతినిధి వర్గాన్ని ఎస్ఈ వద్దకు పంపించారు. జిల్లాలో పెండింగ్లో బకాయిపడ్డ జీతాలు పది రోజుల్లో చెల్లిస్తామని ఎస్ఈ హామీ ఇచ్చినట్లు వెంకటరమణ తెలిపారు. భవిష్యత్తులో కాంట్రాక్టర్ వ్యవస్థ రద్దుచేసి జిల్లా పరిషత్ ద్వారా వేతనాలు కార్మికుల అకౌంట్లో వేస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈయన వెంట పలువురు కార్మికులు వున్నారు.

దుష్ట పాలనను అంతమొందించండి

టిడిపి జిల్లా అధ్యక్షులుకూన రవికుమార్

విశాలాంధ్ర -ఆమదాలవలస : వైసీపీ దుష్ట పాలనను అంత మొందించడమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని టిడిపి జిల్లా అధ్యక్షులు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కూన రవికుమార్ పిలుపు నిచ్చారు. పట్టణంలో ని లక్ష్మీనగర్ వీధి నుండి చంద్రయ్యపేట వరకు శంఖరావం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అబద్ధాలు మోసపూరిత మాటలతో గద్దెనెక్కిన జగన్ రెడ్డి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తు అవినీతి అక్రమాలకు పాల్పడుతూ దృష్ట పాలన సాగిస్తున్నారని దుయ్యబట్టారు. జగన్ అహంకార పాలనకు చరమగీతం పాడి వైసీపీ కబంధ హస్తాలు నుంచి ఆంధ్రప్రదేశ్ను కాపాడుకోవలసిన బాధ్యత మన అందరిపైన ఉందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెంద దానికి శాంతియుత పరిపాలన సాగించేందు కు టిడిపి బిజెపి జనసేన నేతృత్వంలోని చంద్రబాబునాయుడుకే సాధ్యమవుతుందని స్పష్టంచేశారు. రానున్న ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థిత్వానికి మద్దతు అందించాలని కోరారు. ప్రభుత్వ వైఫల్యాలను ఇంటింటికి వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన ప్రతి నిధి పేడాడ రామ్మోహన్ రావు, పైడి మురళీ మోహన్, తమ్మినేని గీతా సాగర్, బోయిన సునీత, కూన వెంకట రాజ్యలక్ష్మి, ఎన్ని శ్రీదేవి, బోర గోవిందరావు, బోనెల అప్పారావు, గురుగు బెల్లి నాగేశ్వరరావు, అన్నెపు సూరి బాబు, తెలుగుదేశం జనసేన కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి ముఖ్యమంత్రి జగన్

విశాలాంధ్ర-మందస: పేదల పక్షపాతి ముఖ్యమంత్రి జగనని వారి అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని డా. వైయస్సార్ ఉద్యాన యూనివర్సిటీ బోర్డు మెంబర్ బత్తిని లక్ష్మణ్ అన్నారు. బుధవారం మండలం భేతాళపురం పంచాయతీ లక్ష్మీపురం గ్రామంలో ఎంపీపీ డొక్కరి దానయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన వైయస్.ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్ష పథకం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బత్తిని లక్ష్మణ్ మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి దేశ చరిత్రలో మొదటి సారిగా గ్రామాల్లో ఆస్తి హక్కు ధృవ పత్రాలనివ్వాలని తీసుకున్న నిర్ణయం ఒక గొప్ప అభ్యుదయవాదిగా భావిస్తున్నానని, నిజంగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ యాజమాన్య ఆస్తి ధ్రువపత్రాలను తన చేతులమీదుగా అందివ్వడం కూడా చాలా గర్వంగా ఉందన్నారు. దీనిని ప్రజలందరు గమనించి రానున్న 2024 ఎన్నికలలో మరోసారి మన వైస్సార్సీపీకి ఓటు వేసి మంత్రి డా.అప్పలరాజును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మందస ఎంపీడీఓ,భేతాళపురం సర్పంచ్ మామిడి సింహాద్రి, ఎంపీటీసీ సూరడ వాసు, సచివాలయం సెక్రటరీ కూర్మరావు, బూత్ కన్వీనర్ అడతాల మనోజ్, చీకటి కృష్ణారావు,సంగారు సోమయ్య, జుత్తు తెల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ బాబు షూరిటీ కార్యక్రమం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం తాళ్లవలస పంచాయతీలో సూపర్ సిక్స్ బాబు ష్యూరిటి కార్యక్రమాన్ని మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. అంతకుముందు ఆగ్రామంలో ఉన్న స్వర్గీయ కింజరాపు ఎర్రన్నాయుడు విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ గతంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు అలాగే రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేస్తూ ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జీరు భీమారావు, కార్యదర్శి రెడ్డి అప్పన్న ఆధ్వర్యంలో మండలంలో కల తెలుగుదేశం పార్టీ నాయకులు, ఐటిడిపి నాయుకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టెక్కలి : టెక్కలి మేజర్ పంచాయతీ ఎన్టీఆర్ కాలనీ లో టిడిపి సూపర్ సిక్స్ కార్యక్రమం టెక్కలి టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలు.రాష్ట్ర తెదేపా అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు టెక్కలి మండల తెదేపా నేతలు మండలంలో గల టెక్కలి మేజర్ పంచాయతీ ఎన్టీఆర్ కాలనీ లో 18 లైన్లో గల ప్రతీ కుటుంబాన్ని కలిసి తెదేపా ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అందరూ సహకరించాలని మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉందని టెక్కలి మండల నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో టెక్కలి మండల అధ్యక్షులు బగాది శేషగిరి రావు, హనుమంతు రామకృష్ణ, మామిడి రాము, మట్టా పురుషోత్తం, కోళ్ల లవకుమార్, మెండ దమయంతి, టెక్కలి మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళా సాధికారతతోనే అక్కచెల్లెమ్మల జీవితాల్లో వెలుగులు

వైసీపీ ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్

విశాలాంధ్ర -నందిగాం: మహిళా సాధికారతే లక్ష్యంగా అక్క చెల్లెమ్మల జీవితాల్లో వెలుగులు నింపడానికి జగనన్న ప్రభుత్వం అందిస్తున్న కానుక వైయస్సార్ చేయూత అని ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ అన్నారు. బుధవారం స్థానిక జూనియర్ కాలేజ్ ఆవరణంలో డ్వాక్రా మహిళలకు చేయూత చెక్కులను ఆయన అందజేశారు. మండలంలోని పెద్దలను పల్లిలో రైతు భరోసా కేంద్రం చిన్నలోని పల్లిలో కమ్యూనిటీ సెంటర్ కాపుతెంబూరు సచివాలయ భవనాన్ని వైకాపా ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నడుపూరు శ్రీరామ్ మూర్తి, మండల జెసిఎస్ ఇంచార్జ్ జద్యడ జయరాం, వైస్ ఎంపీపీలు సువ్వారి వసంత కుమార్, రెగల లక్ష్మీకాంతం, సర్పంచులు పోలాకి మోహన్ రావు, కనితి నారాయణమూర్తి, ఈ పిఎసిఎస్ అధ్యక్షులు కురమాన బాలకృష్ణ రావు, కార్యక్రమంలో జడ్పిటీసిలు, ఏఎంసీ చైర్మను, నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, వాలంటీర్లు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

స్థల దాతకు ఘన సత్కారం

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని బెజ్జిపుట్టుగ గ్రామంలో సచివాలయ నిర్మాణానికి స్థలం అందజేసిన దాతకు వైఎస్ఆర్సిపి నాయకులు ఘనసత్కారం చేశారు. ఈ మేరకు సచివాలయ నిర్మాణానికి స్థలం విరాళంగా అందజేసిన బార్ల జనార్ధన మనవడు బార్ల రామారావు, కళావతి దంపతులకు స్థానిక సర్పంచ్ ఎస్సీ జీవిత నారాయణస్వామి దంపతులు, ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్,ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్ తో కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మానస పుత్రిక సచివాలయం అని అలాంటి సచివాలయానికి స్థలాన్ని కేటాయించటం అభినందించాల్సిన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు పూడి నేతాజీ,కర్రీ గోపయ్య,ఏఎంసి చైర్మన్ ఎన్ బాబురావు, పిఏసిఎస్ అధ్యక్షులు దేవరాజ్ సాహూ, మండల కో ఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్, ఏఎంసి ఉపాధ్యక్షుడు ఎలమంచి నీలయ్య,కవిటి ఎంపీటీసీ సభ్యులు పూడి నీలాచలం,దూగాన పుట్టుగ సర్పంచ్ దూగాన భద్రాచలం, బిజీ పుట్టుగ ఎంపీటీసీ సభ్యులు పిరియ కృష్ణారావు, వెంకట రావు,వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీఆర్ న్యాయ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : స్థానిక కొన్నావీధిలో గల ఎంపీర్ న్యాయ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ప్రిన్సిపాల్ మోషీ మాట్లాడుతూ మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగతమని, మిగతా విద్యార్థులకు శుభకాంక్షలని, న్యాయరంగంలో అవకాశాలు పుష్కలమని, న్యాయశాఖలో ప్రతీ విద్యార్థి పట్టుసాధించాలని, విద్యార్థులు వారి భవిష్యత్ ప్రయత్నాలలో గొప్ప విజయాన్ని సాధించాలన్నారు. కష్టపడి, ఇష్టపడి గురువులు చెప్పే సలహాలను, సూచనలను పాటిస్తే న్యాయ రంగంలో సానుకూల ప్రభావాన్ని చూపడంలో తప్పక రాణిస్తారన్నారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు, సాంస్కృతిక రంగాలలోనూ, క్రీడా రంగాలలోనూ మెరిసి, కళాశాలకు, తల్లితండ్రులకు కీర్తి ప్రతిష్టతలు తేవాలని ఆకాంశించారు. ఈ సందర్బంగా పలువురు వక్తలు విద్యార్థినీ, విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఈ వేడుకలలో భాగంగా విద్యార్థులు చేసిన నృత్యాలు, ఆడపిల్ల ముఖ్యమని, ప్రతీ ఇంటికి ఆడపిల్ల ఉండాలానే ముఖ్య ఉద్దేశ్యంతో చేసిన నాటిక ప్రధర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పరిపాలన విభాగాధిపతి డి. రమేష్, సీనియర్ అసిస్టెంట్ డి.నాయుడు, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లితండ్రులు, స్థానికులు పాల్గొన్నారు.

నకిలీ బెంతుఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చరాదు

కంచిలి నుంచి పలాస వరకు పాదయాత్ర

విశాలాంధ్ర-పలాస : శ్రీకాకుళం జిల్లాలో నిజమైన బెంతుఒరియాలు లేరని, నకిలీ బెంతుఒరియాలు, బోయ, వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చరాదని జిల్లా జెఎసి అధ్యక్షులు సవర రాంబాబు, ఆదివాసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సవర జగన్నాయకులు డిమాండ్ చేశారు. ఆదివాసీల సమస్యలపై కంచిలి నుంచి పలాస వరకు పాదయాత్ర నిర్వహించి బుధవారం పలాస ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో బెంతు ఒరియాలుగా చెప్పుకుంటున్న వడ్డికులం బి.సిలకు చెందిన వారని, గిరిజన సాంస్కృతిక శిక్షణ సంస్థ అధ్యాయనం ప్రకారం 1961 జనాభా లెక్కల్లో సీతంపేట ఐటిడిఎ పి.వో ఇచ్చిన నివేదికలో బెంతుఒరియాలు 271 మంది (పురుషులు 143, స్త్రీలు 129 మంది) ఉండేవారని అన్నారు. 1979లో జిల్లా నుంచి విజయనగరం జిల్లా ఏర్పడిన తరువాత బెంతుఒరియాలు నివసించే గ్రామాలు విజయనగరంలో కలిశాయని, ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లాలో నిజమైన బెంతుఒరియాలు లేరని అన్నారు. రాష్ట్రంలో ఆదివాసీల సంఘాలు జీవో 52ను రద్దు చేయాలని ఉద్యమాలు చేస్తున్నా కనీసం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రకులాలను గిరిజన జాబితాలో చేర్చే ప్రయత్నం ఆపకపోతే తీవ్ర పరిమాణాలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో వరహాల క్రిష్ణారావు, సవర కుమార్, సవర జగన్, పి.ఈశ్వరరావు, పూరేంద్ర, ఎస్.గణేష్‌లు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులపై దృష్టి పెట్టాలి.

- ఎన్నికల నియమావళి పై అవగాహన కలిగి ఉండాలి
- జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: అపరిష్కృతంగా ఉన్న కేసులపై దృష్టి కేంద్రీకరించి,వేగవంతంగా దర్యాప్తు పూర్తి చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక అదేశించారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో డిఎస్పీలు, సీఐలు, ఎస్ఐలతో జిల్లా ఎస్పీ నెల వారి నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న తీవ్రమైన (గ్రేవ్) కేసులలో నిశితమైన సాక్షి ఆధారాలతో సమగ్రమైన దర్యాప్తుతో పురోగతి సాదించాలని, పెండింగ్ గ్రేవ్ కేసులు దర్యాప్తు వేగవంతం చేసి ఛార్జ్ షీట్ కోర్టులో దాఖలు చేయాలని జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక పోలీసు అధికారులను ఆదేశించారు.ఎస్సి,ఎస్టీ అట్రాసిటీ కేసులను వాస్తవాలు పరిశీలన చేసిలీగల్ గా ఉన్న కేసులలో దర్యాప్తు పూర్తి స్థాయిలో పరిష్కారం చూపాలని, కుల ధృవీకరణ పత్రాలు వీలైనంత మేరకు తీసుకొని ఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు.రేప్,ఫోక్సో కేసులలో దర్యాప్తు నిర్ణీత 60 రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సరిహద్దు చెక్ పోస్టుల వద్ద ఉన్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు.అక్రమ మద్యం, నాటు సారా, గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా ఎస్పీ తెలిపారు.

- ఎన్నికల నేపథ్యంలో అధికారులకు దిశ నిర్దేశాలు... రానున్న సార్వత్రిక ఎన్నికలు నేపథ్యంలో జిల్లాల్లో పని చేస్తున్న ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళి పై అవగాహన కలిగి ఉండాలన్నారు.ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, ప్రతి రోజు విలేజ్ విజిట్ చేసి గ్రామస్తులతో సమీక్షించి ఎన్నికలు పై అవగాహన కల్పించాలని సూచించారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి భౌగోళిక పరిస్థితులు మౌలిక సదుపాయాలపై పరిశీలన చేయాలన్నారు. ఎన్నికల విధుల్లో భాగంగా ప్రతిఒక్కరు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ డా.ప్రేమ్ కాజల్, డిఎస్పీలు డి.బాల చంద్ర రెడ్డి, జి.నాగేశ్వర రెడ్డివై శృతి,బి.విజయ కుమార్, తిరుమలరావు, ఆర్.శ్రీనివాస్ రావు, ట్రైని డిఎస్పీ సి.హెచ్.రాజ, జిల్లా వ్యాప్తంగా ఉన్న సీఐలు, ఎస్ఐ పాల్గొన్నారు.

వైకాపా ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

- టిడిపి మండల నాయకులు తమ్మినేని చంద్రశేఖర్

విశాలాంధ్ర-ఆమదాలవలస: వైకాపా ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డా యని, ఆ పార్టీ నాయకుల ను ఎవరూ నమ్మే పరిస్థితిలో లేరని టిడిపి మండల పార్టీనాయ కులు తమ్మినేని చంద్రశేఖర్ అన్నారు. బుధ వారం మండలంలో పెద్ద జొన్న వలస, చిన్న జొన్నవలస గ్రామాలలో బాబు షూరిటీ భవి ష్యత్ గ్యారంటీ పై ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా టిడిపి మాట్లాడు తూ రానున్న నెల రోజుల్లో వైకాపా ప్రభుత్వం ఇంటికి వెళ్ళటం ఖాయమని అన్నారు. రాను న్న భవిష్యత్ తరానికి టిడిపికి ఓటర్లందరూ పట్టం కట్టాలని ప్రజలకు వివరించారు. కొత్త గా ఓటు వేయవలసిన యువత ఆలోచించి టిడిపి ప్రభుత్వానికి అధికారం కట్టబెడితే, రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్లో మంచి ఉద్యోగ అవకాశాలు కాబోయే ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు మంచి భవిష్యత్తు కల్పిస్తా రని వివరించారు. ప్రతి ఒక్కరూ విజ్ఞతతో ఆలోచించి రానున్న ఎన్నికల్లో టిడిపి ప్రభు త్వానికి మద్దతు అందించాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షులు నూకరాజు, పార్టీ ప్రధాన కార్యదర్శి సనపల ఢిల్లేశ్వర్ రావు, కోరుకొండ రమణలు కలలకు రెక్కలు పథకంపై విద్యార్థులకు వివరించారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థులకు పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతిలో ప్రతిభ సాధించాలి

విశాలాంధ్ర-కవిటి : విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో మంచి ప్రతిభ సాధించాలని శ్రీశయన చైతన్య దీపిక ప్రతినిధులు కోరారు. కవిటి మండలం గొంద్యాలపుట్టుగ గ్రామంలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అట్ట, పెన్ను, స్కేల్, కంపాస్‌బాక్స్‌లను సంస్థ తరపున అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు దేవాడ మోహనరావు, దుద్ది వీర్రాజు మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరేందుకు ఇదే చక్కని అవకాశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పొందూరు బాలకృష్ణ, కవిటి పంచాయతీ ఉపసర్పంచ్ దేవాడ కుమారి దుర్యోధన, ఆనింగి నారాయణ, బి.జానకిరావు, డి.లోకనాథం, గ్రామస్తులు పాల్గొన్నారు.

140 మందికి ఇళ్ళ పట్టాలు పంపిణీ

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : నవరత్నాల్లో భాగమైన ,పేదలందరికి ఇల్లు పదకం 12,13 వార్డులకు సంబంధించిన బెల్లుపడ కాలనీ-02 సచివాలయం పరిధి లబ్దిదారులకు బుధవారం ఇళ్ళ పట్టాలను అందజేసారు. మున్సిపల్ కమీషనర్ ఎన్. రమేష్ ఆధ్వర్యంలో మున్సిపల్ ఛైయిర్‌పర్సన్ పిలక రాజలక్ష్మీ చేతుల మీదుగా 140మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో వై.సి.పి టౌన్ ప్రెసిడెంట్ ప్రకాశ్ పట్నాయక్, బుడ్డేపు త్రినాథ్ , బెల్లుపడ కాలనీ -02 సచివాలయ సెక్రటరీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంటిఎస్ ఉపాధ్యాయల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-పలాస: 1998 డిఎస్సీ, 2008 డిఎస్సీల ద్వారా టైమ్‌స్కేల్ (ఎంటిఎస్) ద్వారా నియమించబడిన ఉపాధ్యాయుల సర్వీసును క్రమబద్ధీకరించాలని శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యాయుల సంఘం మాజీ అధ్యక్షులు, ఉపాధ్యాయ వాణి జిల్లా కన్వీనరు జి.మధుసూధనరావు కోరారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల మాదిరిగా పదవీ విరమణ వయస్సును 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచాలని, 1998 డిఎస్సీ ద్వారా ఎంపికైన ఎంటిఎస్ ఉపాధ్యాయులు ఇప్పటికే చాలా సర్వీసును నష్టపోయారని, వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభంలో కొంతమందికి పదవీ విరమణ వయస్సు సమీపిస్తుందని, కానుక అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం వారి పట్ల సానుభూతి తెలిపి వారి సర్వీసులను రెగ్యులర్ చేయాలని కోరారు.

సూపర్ సిక్స్ పథకాలపై ప్రచారం



విశాలాంధ్ర-రణస్థలం : ఎచ్చెర్ల నియోజకవర్గం, రణస్థలం మండలం బికోష్ట పంచాయతీ, పైడిపేట, వల్లభరావు పేట పంచాయతీ వెంకటరావుపేట గ్రామాలలో పర్యటించి రాష్ట్ర ప్రగతి కోసం, ప్రజా సంక్షేమం కోసం టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ కలిసి ప్రకటించిన బాబు సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి వెళ్లి టీడీపీ-జనసేన అధికారంలోకి రాగానే అమలు చేయనున్న పథకాల గురించి ప్రజలకు టిడిపి యువ నాయకులు, రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, బూత్ ఇంచార్జిలు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు, స్థానిక కోష్ట పంచాయతీ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు, తదితరులు, పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఎస్సైని కలిసిన వైకాపా నాయకులు

విశాలాంధ్ర-సంతబొమ్మాలి : సంతబొమ్మలి సబ్ ఇన్స్పెక్టర్ను సంతబొమ్మాళి మండలం వైకాపా నాయకులు మండలం ఎంపీపీ ప్రతినిధి మెరుగు అప్పారావు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా బుధవారం కలిశారు. ఎస్సైకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలో గల వైకాపా నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు ఉన్నారు.

ఊపందుకుంటున్న పలాస రాజకీయాలు!

వైసీపీ, టీడీపీల్లో చేరుతున్న ఆశావాహులు

విశాలాంధ్ర-పలాస : పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు మరో నెల రోజుల్లోగా జరుగుతుండడంతో పలాస నియోజకవర్గం రాజకీయాలు ఊపందుకున్నాయి. వైసీపీ, టీడీపీల్లో ఆశావాహులు జోరుగా చేరి కండువాలు మార్చుకుంటున్నారు. గతంలో బలహీనంగా ఉన్న టీడీపీ, జనసేన, బిజెపితో జతకట్టి కూటమిగా ఏర్పడడంతో అధికార వైసీపీకి గట్టి పోటీ ఇచ్చే విధంగా రాజకీయ సమీకరణలు జరుగుతున్నాయి. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బిజెపి వేర్వేరుగా ఈ నియోజకవర్గంలో అసెంబ్లీ అభ్యర్థులు పోటీ చేయడంతో వైసీపీ అభ్యర్థి, మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు 16వేల ఓట్లు మెజార్టీకి పైగా ఓట్లుతో గెలుపొందారు. ఈ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థిగా గౌతు శిరీషా పోటీ చేస్తున్నారు. వైసీపీ అభ్యర్థిగా డాక్టర్ సీదిరి అప్పలరాజు పోటీ చేస్తున్నారు. మంత్రి సీదిరి అప్పలరాజు తన గెలుపు పై దీమాగా ఉన్నప్పటికీ నియోజకవర్గంలో మారిన రాజకీయ సమీకరణతో గౌతు శిరీషా గట్టి పోటీ ఇచ్చే అవకాశాలున్నాయి. టీడీపీ గెలిచే విధంగా బిజెపి, జనసేన పార్టీల నాయకులను పార్టీ కార్యకర్తలను తమ వైపు తిప్పుకునే విధంగా టీడీపీ కేడరు తీవ్రంగా కృషి చేస్తున్నారు. బిజెపి, జనసేన పార్టీల నుంచి ఓట్లు బదలాయింపు జరిగే విధంగా టీడీపీ కేడరు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. అయితే అధికార వైసీపీ ఆర్థిక వనరులు వ్యయం చేసే విధంగా వారికి ధీటుగా ఆర్థిక వనరులు ఖర్చు చేస్తేనే టీడీపీ అభ్యర్థి వైసీపీ అభ్యర్థికి గట్టి పోటీ ఇవ్వగలరని, ఆర్థిక వనరులు ఎన్నికల్లో ఖర్చు చేయకపోతే వైసీపీకి గట్టి పోటీ ఇచ్చే పరిస్థితులు ఉండకపోవచ్చునని, ఆ పార్టీ వర్గాలే బాహాటంగా అంటున్నారు. 2019 ఎన్నికల్లో ఆర్థిక వనరులు ఖర్చు చేయడంలో వెనుకంజ చేయడం, గ్రామస్థాయిలో నమ్ముకున్న టీడీపీ కేడరు పార్టీ ఫండ్ కైంకర్యం చేయడం వలన సమన్వయం లేకపోవడం వలన గౌతు శిరీషా ఘోరమైన ఓటమి చవిచూడాల్సి వచ్చిందని ఆ పార్టీ శ్రేణులు బాహాటంగానే అంటున్నారు.

వైసీపీ అంచనాలు ఇలా ఉన్నాయి. : నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సి.ఎం వై.ఎస్.జగన్మోహనరెడ్డి చరిస్మాతో పాటు టీడీపీ అభ్యర్థి గౌతు శిరీషా అయితే తమకు గెలుపునకు ఢోకా లేదని వైసీపీ శ్రేణులు అంటున్నారు. గౌతు శిరీషా తనకు పోటీ కాదన్న ధీమాతో మంత్రి సీదిరి అప్పలరాజు ఉన్నారు. ఎవరి అంచనాలు వారికి ఉన్నప్పటికీ ఈ ఎన్నికల హెరాహోరి జరిగే అవకాశాలున్నాయని పరిశీలకులు భావిస్తున్నారు.

పలాసలో అభివృద్ధి శూన్యం

ఎంపీ కింజరాపు రామ్మోహనాయుడు

విశాలాంధ్ర-పలాస : రాష్ట్ర మంత్రి సీదిరి అప్పలరాజు దోచుకునేందుకే శ్రద్ధ చూపారే తప్పా పలాస అభివృద్ధి కోసం కృషి చేయలేదని జిల్లా ఎం.పి కింజరాపు రామ్మోహనాయుడు విమర్శించారు. కాశీబుగ్గ డెంకివీధిలో బుధవారం వైసీపీ నుంచి సుమారు 100 కుటుంబాలు టీడీపీలో చేరాయి. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముందుగా నర్సిపురం రైల్వే కాలిబాట వంతెనను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో తాగునీరుకు ప్రజలు అల్లాడిపోతుంటే తాగునీరు సరఫరా చేయలేని పరిస్థితిలో అధికార పార్టీ నాయకులు ఉన్నారని ఆరోపించారు. 700 కోట్ల రూపాయలతో ఇంటింటికి తాగునీరు సరఫరా చేస్తున్నామని ప్రచారం చేసుకుంటున్నారే తప్పా ఎక్కడా చుక్కనీరు ఇచ్చే పరిస్థితులు లేదన్నారు. నర్సిపురం కాలిబాట మూసివేయడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, చెప్పిన వెంటనే రైల్వే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తక్కువ సమయంలోనే కాలిబాటను తెరిపించామన్నారు. అనంతరం టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషా మాట్లాడుతూ మంత్రి అప్పలరాజు మంత్రి పదవీ చేపట్టి అభివృద్ధి కన్నా సొంత ఆస్తులు పెంచుకున్నారని విమర్శించారు. కిడ్నీ ఆసుపత్రి ప్రారంభించారని, అందులో పూర్తిస్థాయిలో పరికరాలు, సిబ్బందిని నియమించకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి క్రిష్ణారావు, బడ్డ నాగరాజు, జనసేన పలాస నియోజకవర్గం ఇన్‌చార్జీ డాక్టర్ వి.దుర్గారావు, బిజెపి నాయకులు పాలవలస వైకుంఠరావు, ఆయా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలాస నియోజకవర్గంలో 'మజ్జి' పోటీ..?

కాంగ్రెస్ నాయకులు డా.జీవి వ్యూహం.!

విశాలాంధ్ర-పలాస : 2024 అసెంబ్లీ ఎన్నికలల్లో పలాస నియోజకవర్గానికి సంబంధించి దివంగత పిసిసి అధ్యక్షులు మాజీ మంత్రి మజ్జి తులసీదాస్ తనయుడు మజ్జి త్రినాద్‌బాబు పోటీ చేసేందుకు సన్నహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ జీవితేశ్వరరావు ప్రోద్భలంతో పక్కా వ్యూహంతో ఎన్నికల్లో నిలబడేందుకు పావులు కదుపుతున్నట్లు సమాచారం. నియోజకవర్గంలో అత్యధిక ఓట్లు శాతం గల కాళింగ కులానికి చెందిన త్రినాద్‌బాబు స్వగ్రామం పాత్రపురం కాగా అదే గ్రామానికి చెందిన డాక్టర్ జీవితేశ్వరరావు ఆయనను ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ మజ్జికి కేటాయిస్తే డాక్టర్ జీవితేశ్వరరావు ప్రత్యక్ష ఎన్నికలకు దూరంగా ఉండి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు బోగటా. ఒక వేళ మజ్జి త్రినాద్‌బాబు కాంగ్రెస్ టిక్కెట్ నిరాకరిస్తే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసేందుకు ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. మజ్జి త్రినాద్ బాబు తండ్రి తులసీదాస్, చిన్నాన్న నారాయణరావు, అక్కడ మజ్జి శారదలు కాంగ్రెస్ పార్టీలో తుది వరకు కొనసాగారు. ఆ వారసత్వాన్ని తులసీదాసు తనయుడు త్రినాద్‌బాబు కొనసాగించేందుకు వచ్చే ఎన్నికలే సరైన మార్గమని భావించి డాక్టర్ జీవితేశ్వరరావు సూచనలు సలహాలతో పోటీకి సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ విషయమై డాక్టర్ జీవితేశ్వరరావు వద్ద ప్రస్తావించగా రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తూ పార్టీ అభివృద్ధి కూడా తోడ్పాటు అందిస్తామన్నారు.

అర్హులను పట్టించుకోని వైసిపి

టిడిపి జిల్లా అధ్యక్షులు రవికుమార్ విమర్శ

విశాలాంధ్ర-ఆమదాలవలస: అర్హులకు ప్రభుత్వ పథకాల అందకుండా కార్యకర్తల సిఫారసు లకే సంక్షేమ ఫలాలు అందించి పేదల అన్యాయం చేశారని టిడిపి జిల్లా అధ్యక్షులు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కూన రవికుమార్ విమర్శించారు. పట్టణంలో ని లక్ష్మీనగర్ లో దివ్యాంగుడు రవికుమార్ వద్ద తనకు జరిగిన అన్యాయా న్ని బుధవారం మొరపెట్టుకున్నారు. స్పందించిన రవికుమార్ రెండు నెలల్లో రేషన్ కార్డు వికలాంగు పింఛన్, కుల ధ్రువీకరణ పత్రము అందించేలా చూస్తానని హామీ ఇచ్చారు. అబ ద్ధాల పునాదుల పైన వైసీపీ ఉందని వారి మోసపూరిత విధానాలకు స్వస్తి పలికే సమ యం ఆసన్నమైంది అన్నారు. రాబోయేది ప్రజా ప్రభుత్వమని రెండు నెలల్లో నీ కంద వలసిన అన్ని సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు. రాష్ట్ర ప్రజలను మోసం చేస్తు అవినీతి అక్రమాలకు పాల్పడుతూ పాలన సాగిస్తున్నారని దుయ్యబట్టారు. జగన్ అహంకార పాలనకు చరమగీతం ప్రజలు పాడనున్నారన్నారు. అర్హత ఉన్నప్పటికీ టిడిపి అభిమాని అనే దురుద్దేశంతో పథకాలు అందించలేదని విమర్శించారు. పేదవారికి పార్టీ రంగులు పూయటం ఎంత వరకు సమంజ సంమన్నారు. అధికారులు ఇటువంటి వారిని గుర్తించకపోవడం శోచ నీయమన్నారు. త్వరలోనే అన్ని పథకాలు దివ్యాంగులకి అందేలా చూస్తామన్నారు. ఆయనతోపాటు జనసేన ప్రతి నిధి పేడాడ రామ్మోహన్‌రావు పైడి మురళీ మోహన్, తమ్మినేని గీతా సాగర్, బోయిన సునీత, కూన వెంకట రాజ్యలక్ష్మి, ఎన్ని శ్రీదేవి, బోర గోవిందరావు, బోసెల అప్పా రావు, గురుగుబెల్లి నాగేశ్వరరావు, అన్నెపు సూరి బాబు తెలుగు దేశం జనసేన కార్యకర్తలు, అభి మానులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలను నమ్మించి మోసం చేసిన జగన్ : ఎంపీ రామ్మోహన్

విశాలాంధ్ర-నందిగాం : మండలం కాపు తెంబూరు గ్రామంలో రూ.10 లక్షల అంచనా వ్యయంతో కుమ్మరి వీధిలో కమ్యూనిటీ భవనం నిర్మాణానికి పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి మద్యం నిషేధం అంటూ చెప్పి ప్రజల చేత ఓట్లు వేయించుకొని మద్యము అమ్ముకొని ప్రజల జీవితాలతో వ్యాపారం చేసుకుంటున్నారని అన్నారు. మరో రెండు నెలల్లో ప్రజలు ఓట్లతో తగిన బుద్ధి చెబుతారని మహిళలకు పెద్ద మోసం చేశాడని అన్నారు. అచ్చెన్నాయుడు అంటే ఆషామాషీ కాదని రేపు ప్రభుత్వం వచ్చాక దెబ్బేంటో చూపిస్తామని రామ్మోహన్ నాయుడు హెచ్చరించారు. సొంత తల్లికి జగన్ మోహన్ రెడ్డి మోసం చేశాడని ఇంకా ప్రజలకి ఏం చేస్తారని అన్నారు. ఈ ఐదు సంవత్సరాల కాపు తెంబూరు గ్రామానికి ఏం చేశారని నేను అడుగుతున్నాను ఇక్కడున్న నాయకులు చెప్పండని ప్రశ్నించారు. పోలీసులతో కేసులు పెట్టించి అరాచకాలు చేయించారన్నారు. ఈసారి కూడా మళ్లీ మేము గెలుస్తామంటే ప్రజలకు ఒక నమ్మకం భరోసా ఇచ్చి గెలుస్తామని అన్నారు. సవర దిమ్మడిజోల పంచాయితీ రామకృష్ణాపురంలో చెరువు కెళ్లే మార్గం రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షులు పినకాన అజయ్ కుమార్, టిడిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పోలాకి చంద్రశేఖర రావు, వంశధార చైర్మన్ బీసీ సెల్ రాష్ట్ర ప్రతినిధి మల్ల బాలకృష్ణ, తెలుగు యువత అధ్యక్షుడు మెండ దాసు నాయుడు, కొల్లి హరిబాబు, టిడిపి కార్యకర్తలు, ్హిళలు తదితరులు పాల్గొన్నారు.

మునగ సాగుపట్ల అవగాహన కల్పించాలి : ఏపీడి

విశాలాంధ్ర-కవిటి : రైతులకు మునగ సాగు పట్ల అవగాహన కల్పించాలని ఏపీడి శ్రీనివాసరెడ్డి క్షేత్రస్థాయి సిబ్బంది సూచించారు. ఈ మేరకు బుధ వారం మండల మహిళా సమైక్య భవనంలో క్షేత్రస్థాయి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సన్న చిన్న కారు రైతులకు మునగ సాగుపట్ల అవగాహన కల్పించి మునగ సాగు చేసే విధంగా కృషి చేయాలని అన్నారు. గ్రామాల్లో వలసలు నివారించేందుకు ఉపాధి హామీ వేతనదారులకు వంద రోజులు పని దినాలు కల్పించాలని కోరారు.హౌసింగ్ నిర్మాణ పనులు, నీటి కుంటలు పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో భాస్కర్ రావు,ఈసీ నెయ్యిల నీలంబర్, టెక్నికల్ అసిస్టెంట్ శ్యాంసుందర్, ముద్దపు దివ్య, క్షేత్రస్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మరోసారి వేలం పాట రద్దు

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : మున్సిపాలిటీ పరిధిలో వీధి బజారు కమేళా, కొబ్బరి చెట్ల ఫలసాయం, లైబ్రరీ పాత పేపర్ల విక్రయాల కోసం రెండవ సారి నిర్వహించిన వేలం పాటకు కూడా కౌన్సిల్ ఆమోద ముద్ర పడలేదు. రెండు రోజుల క్రితం రెండవసారి నిర్వహించిన వేలం పాట ఆమోదం కోరుతు కమీషనర్ ఎన్.రమేష్ సమన్వయంతో ఛైయిర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అధ్యక్షతన బుధవారం మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. గతంతో పోల్చుకుంటే మున్సిపాలిటీ ఆదాయం తగ్గిందని అటువంటి పరిస్థితుల్లో వేలం పాటను రద్దు చేయాల్సిందే అని కౌన్సిలర్లు సుగ్గు ప్రేమ్‌కుమార్, బచ్చు జగన్, చిడిపోతు జగన్‌లు పట్టుబట్టారు. రెండవసారి కూడా వేలం పాట నిర్వహించి రద్దు చేస్తే మరోమారు సీల్డ్ టెండర్ల ద్వారా బిడ్ స్వీకరించాల్సివస్తుందని ఛైయిర్‌పర్సన్ సభ్యులకు వివరించి, సభ్యుల సూచనల మేరకు వేల పాట రద్దు చేస్తున్నట్లు రికార్డు చేసారు.

సూపర్ సిక్స్‌తో సంక్షేమం

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను ప్రజలు గమనించాలని, అప్పుల ఊబిలో కూరుకుపోయి అభివృద్ధి లేకుండా ఉందని తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు కాళ్ళ జయదేవ్ అన్నారు. బుధవారం 21వ వార్డుకు చెందిన 40వ నెంబర్ పోలింగ్ బూత్ పరిధిలో సూపర్ సిక్స్ అంశాల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్ళి తెలుగుదేశం-జనసేన ఉమ్మడి మ్యానిఫేస్టోలోని అంశాలు తెలిపి కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు సహకరించాలని విజ్ఞప్తి చేసారు.

బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని జి కరాపాడు మండల ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించి ఇటీవల బదిలీలపై వేరువేరు పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయులను ప్రస్తుత సిబ్బంది, గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ఈ మేరకు బుధవారం ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించిన బల్ల ధర్మారావు, నర్తు సోమేశ్వర రావు, మామిడి ధర్మారావు, మహేశ్వర చౌదరి, గిరి శంకర్రావు ఉపాధ్యాయులకు ఎంఈఓ ధనుంజయ మజ్జి, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తుల చేతుల మీదుగా ఘన ఆత్మీయ సత్కారం నిర్వహించి జ్ఞాపికలను అందజేశారు. ఉపాధ్యాయ సత్కార సమావేశం స్థానిక ప్రధానోపాధ్యాయులు బొత్స కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని సమాజంలో ఎంతో గౌరవాన్ని కలిగి ఉందని అన్నారు. సమాజాన్ని మార్చేశక్తి ఉపాధ్యాయునికి మాత్రమే ఉందని అన్నింటికీ మించి ఈ వృత్తిలో జీవించినప్పుడు పొందే ఆనందం, సంతృప్తి అమూల్యమైనవని అన్నారు. ఈ ఆనందాన్ని, సంతృప్తిని వేరెవరూ పొందలేరని అన్నారు. ఆలాంటి ఆనందాన్ని సంతృప్తిని పొందానికి తాను ఉపాధ్యాయుని వృత్తిని ఎంచుకొన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిలగాం కాంప్లెక్స్ చైర్మన్ రాజు గ్రామ పెద్దలు ఎన్ రామారావు, దట్టి దాలయ్య, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు బల్లెడ లక్ష్మణమూర్తి,మెర్రి గోపి, శ్రీరామ్ బిసాయి,దుడిష్టి రౌలో, అశోక్, సాయిరాజు, వెంకట్రావు, జ్యోత్స్న, పాపారావు, పి ఎం సి చైర్మెన్ దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

కరుణాచారికి ఘన నివాళి



విశాలాంధ్ర-సోంపేట : తొలి తరం కమ్యూనిస్టు నేత గానుగుల కరుణాచారికి కమ్యూనిస్టు నేతలు బుధవారం సోంపేట మండలం మామిడిపల్లి గ్రామంలో జరిగిన స్థూపావిష్కరణ కార్యక్రమంలో ఘన నివాళులు అర్పించారు. కరుణాచారి స్మారక స్థూపాన్ని సిపిఎం పూర్వ రాష్ట్ర కార్యదర్శి పి.మధు ఆవిష్కరించారు. పార్టీ జెండాను సీపీఎం జిల్లా కార్యదర్శి గోవిందరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మామిడిపల్లిలో విజ్ఞాన కేంద్రం అధ్యక్షులు జుత్తు సింహాచలం అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో కామ్రేడ్ మధు ప్రసంగించారు. స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని జైలు జీవితం అనుభవించిన కరుణాచారి జాతీయ భావాలు ఎనలేనివని అన్నారు. మార్పు పద్మనాభం, బెందాళం గవరయ్య, గానుగుల అరుణాచారి క్విట్ ఇండియా ఉద్యమం సందర్భంగా కడలూరు జైలులో ఏకె గోపాలన్‌తో పరిచయం ఏర్పడి కమ్యూనిస్టులుగా జిల్లాకు వచ్చిన తొలితరం నాయకులని వారన్నారు. తరుణాచారి మందస జమీందారీ వ్యతిరేక పోరాటంలోనూ రైతురక్షణ యాత్రలో క్రియాశీలక పాత్ర పోషించారని అన్నారు. చీపీ ప్రాజెక్టు, పాడిగాం ప్రాజెక్ట్, హంసరాలీ ప్రాజెక్టు నిర్మాణం చేయాలని ఉద్దానం ప్రాంతంలో అనేక ఉద్యమాలు నిర్మించారని వారు కొనియాడారు. నిర్బంధాలను సైతం లెక్క చేయకుండా చివరి వరకు ఎర్రజెండా ఆశయ సాధన కోసం పోరాడిన మహా యోధుడని వారన్నారు. ఏ స్వాతంత్ర్యం కోసం అయితే జైలుకు వెళ్లారో నేడు బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ స్వాతంత్ర్యం ప్రమాదంలో పడిందని వారు విమర్శించారు. బిజెపి ప్రభుత్వం దేశ సంపదని సహజ వనరులను కార్పోరేట్లకు దారాదత్తం చేస్తుందని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు చేయడమే గానుగుల తరుణాచారికి మనమిచ్చిన ఘనమైన నివాళి అని వారన్నారు. సీపీఎం పార్టీ శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు కార్యదర్శి వర్గసభ్యులు కె.మోహనరావు మాట్లాడుతూపోరాట చరిత్ర నేటి తరానికి స్ఫూర్తిదాయకమైందని అన్నారు. తొలితరం కమ్యూనిస్టులు మార్పు పద్మనాభం, బెందాళం గవరయ్య, గానుగుల తరుణాచారిలు యావత్ జీవితాన్ని ప్రజలకు అంతకితం చేశారని కొనియాడారు. సభ ప్రారంభానికి ముందు మామిడిపల్లిలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీగా స్థూపం వద్దకు చేరుకున్నారు. అక్కడ ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో ఆటపాటల కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో గానుగుల తరుణాచారి విజ్ఞాన కేంద్రం గౌరవ అధ్యక్షులు పాతిన కృష్ణమూర్తి, సీపీఎం మండల కన్వీనర్ సంగారు లక్ష్మీనారాయణ, సీపీఎం నాయకులు తెప్పల పాపారావు, కర్రి సింహాచలం, వివిధ రైతు, ప్రజా సంఘాల నాయకులు ఎం.లోకనాథం, గౌరకల లింగరాజు, ఎల్.బాబూరావు, డి.నేతాజీ, ఎస్.దివాకర్, మాధవరావు, శేషగిరిరావు, కుసుమ, అజయ్,కుమార్, మార్కండేయులు, నిర్మల, గణపతి, దేవేంద్ర, బి.వాసు తదితరులు పాల్గొని మాట్లాడారు.